క్లుప్తంగా

కల్యాణం.. కమనీయం



తలంబ్రాలు ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్య కల్యాణం ఘనంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. అర్చకులు కె.కె.రంఘనాథ్ తదితరులు విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణ ధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

సుబ్రహ్మణ్య స్వామికి విశేష అభిషేకాలు



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

సింహాచలం: అడవివరం దరి విజినిగిరిపాలెంలోని ఉమాచంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో కొలువైన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మంగళవారం అభిషేకాలు, పూజలు విశేషంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్‌కృష్ణశర్మ పూజలు నిర్వహించారు.

ఘనంగా వెంకన్న కల్యాణం



తలంబ్రాలు ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: వెంకటాద్రిపై మంగళవారం వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. చాతుర్మాస పూజల్లో భాగంగా శ్రీదేవి,భూదేవిసమేతంగా వెంకన్న ఉత్సవమూర్తులను వేదికపై అధిష్టంపజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు రామానుజమ్ ఆధ్వర్యంలో విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ఘట్టలతో కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు స్వామివారి ప్రసాదం అందజేశారు.

సింహపురి హౌసింగ్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ ం

సింహాచలం: జీవీఎంసీ 98వ వార్డు పరిధి సింహపురి హౌసింగ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షుడిగా పీతల విష్ణుమూర్తి, అధ్యక్షుడిగా డి.కామేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కె.అయ్యన్నరావు, సెక్రటరీగా జె.మురళిబాబు, సంయుక్త కార్యదర్శిగా ఆర్.శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా ఎన్.పి.ఆర్.పట్నాయక్ ఎన్నికయ్యారు. అలాగే చీఫ్ అడ్వైజర్‌గా ఎస్.రామారావు, సభ్యులుగా కె.అప్పలనాయుడు, కె.శోభారెడ్డి, టి.చంద్రభూషణ్, జి.జె.శేఖర్, సీహెచ్.కిషోర్, కె.సుబ్రహ్మణ్యం, బి.అప్పలరాజులను ఎన్నుకున్నారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది. కాలనీ అసోసియేషన్ పూర్వ కార్యదర్శి నడింపల్లి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

అష్టదళ పద్మారాధన

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు.

మది నిండుగా.. జెండా పండగ

- వాడవాడలా స్వాతంత్య్రదినోత్సవ వేడుకలు
- సమరయోధుల త్యాగాలను కొనియాడిన వక్తలు

77వ స్వాతంత్య్ర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, గ్రామ సచివాలయాలతో పాటు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జెండా పండగ నిర్వహించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను వక్తలు కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ప్రగతివైపు పయనిద్దామని పిలుపునిచ్చారు.

సింహాచలం: ఎందరో స్వాతంత్య్ర సమరయోధుల ప్రాణత్యాగాలతో దేశానికి స్వాతంత్య్రం వచ్చిందని, వారిని ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. పెందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో మువ్వన్నెల జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుపాడ నాగమణి, జెడ్పీటీసీ ఉప్పిలి దేవి, 94,97 వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ఆదిరెడ్డి మురళి, మెంటి మహేష్, ఎంపీటీసీ రమణ, తహసీల్దార్ శ్యామ్, ఎంపీడీవో వసంత, వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్లె రామునాయుడు, దాసరి సత్తిబాబు,ఉప్పిలి కనకరాజు, మధుపాడ అంజి, దాడి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

- 98వ వార్డు పరిధి సింహపురి హౌసింగ్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో, పెందుర్తి భాష్యం స్కూల్లో, సుజాతనగర్‌లోని అప్‌కిప్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ పాల్గొని జాతీయ జెండా ఎగుర వేశారు.
- లక్ష్మీపురం అంధుల పాఠశాలలో రాంపురం సర్పంచ్ అన్నంరెడ్డి శిరీష జెండా ఎగుర వేశారు. 80 విద్యార్థులకు భోజనం పెట్టి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నంరెడ్డి శ్రీరాములు,వార్డు మెంబర్ జగన్ పాల్గొన్నారు.
- పెందుర్తి పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ శరగడం నరసింహమూర్తి మువ్వన్నెల జాతీయ జెండాను ఎగుర వేశారు.
- నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో జాతీయ జెండాను ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్ ఎగురవేశారు.
- జీవీఎంసీ 97వవార్డు చినముషిడివాడ జిల్లా పరిషత్ హైస్కూల్, వార్డు కార్యాలయంలో కార్పొరేట్ శానాపతి వసంత జెండా ఎగురవేశారు.

సబ్బవరం: సబ్బవరం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఎంపీపీ బోకం సూర్యకుమారి ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌తో తుంపాల అప్పారావు, వైస్ ఎంపీపీలు దాడి ఝాన్సీ లక్ష్మీరాణి, చొక్కాకుల గోవింద్, తహసీల్దార్ సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కొటాన రాము, జిల్లా ఆఆర్వోల సంఘం అధ్యక్షుడు సబ్బవరపు త్రినాథ రామకాసు, మండల జేసీఎస్ కన్వీనర్ సబ్బవరపు ముత్యాలనాయుడు, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్ మండలపార్టీ కన్వీనర్ కర్రిబాబు పాల్గొన్నారు.

- మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీపీ బోకం సూర్యకుమారి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
- స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ రంగనాథం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.
- దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ఇన్‌చార్జి వీసీ డాక్టర్ శ్రీసుధ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం న్యాయ విద్యార్థులనుద్దేశించి ఉపన్యాసం అందించారు.
- సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సీతాలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు.
- సబ్బవరంలోని బీటీఆర్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సుమారు 77 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ చేశారు. అనంతరం సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ రంగనాథం,ఎస్ఐ ఎల్. సురేష్‌తో పాటు అకాడమీ డైరెక్టర్, రిటైర్డ్ హవల్దార్ శివ,రిటైర్డ్ హవల్దార్లు శ్రీను,బలిరెడ్డి విజయ,లగుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.
- ఆరిపాకలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పాలిశెట్టి పార్వతి,వైస్ ఎంపీపీ దాడి ఝాన్సీ లక్ష్మీరాణి జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో భాగంగా 2022–23 విద్యా సంవత్సరంలో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన దార పుష్పలత,పట్నాల వర్షిత, ఎన్. ఆంథొని,ఎస్. దీపికలకు వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్ ప్రోత్సాహంతో రూ.5 వేలు,4 వేలు,3 వేలు,2 వేలు చొప్పున అందజేశారు.



పెందుర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్



ఎంపీడీవో కార్యాలయం వద్ద గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తదితరులు



సబ్బవరంలో 77 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న బీటీఆర్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు

వాడవాడలా..

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో మంగళవారం 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కొండదిగువ పరిపాలన కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని దేవస్థానం ఈఈ శ్రీనివాసరాజు ఎగురవేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల, వేద పాఠశాల విద్యార్థులకు స్వామివారి ప్రసాదం అందజేశారు. దేవస్థానం పూర్వ అనువంశిక ధర్మకర్త పూసపాటి ఆనందగజపతిరాజు పేరిట ఆయన సతీమణి సుధాగజపతిరాజు ఈ ఏడాది దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాలలో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన హారికకు రూ.5వేలు అందజేశారు.



సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో వందన సమర్పణ చేస్తున్న సీఐ రంగనాథం

- 98వవార్డు అడవివరంలోని గోశాల లేఅవుట్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమి పాఠశాలలో అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సింహగిరి వర్తక సంఘం అధ్యక్షుడు మొగ్గ కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పూర్ణిమ పాల్గొన్నారు.
- అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్, మహాత్మా జ్యోతీబాపూలే ఏపీ బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, అడవివరం, పాత అడవివరం, విజినిగిరిపాలెం, చాకిరేవుకొండలో ఉన్న మండల పరిషత్ ప్రాథమి పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
- అడవివరం కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ భవనం ఆవరణలో సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి జాతీయ జెండా ఎగురవేశారు.
- అడవివరం ఆరోగ్యకేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ నాయక్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురువేశారు.
- అడవివరంలోని మౌంట్ డియోస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణల్లో విద్యార్థులు చేసిన నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏవో సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భరతమాత విగ్రహావిష్కరణ

గోపాలపట్నం: జీవీఎంసీ 88వ వార్డు నరవ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన భరతమాత విగ్రహాన్ని ప్రధానోపాధ్యాయురాలు కామేశ్వరిదేవి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ స్వాతంత్య్రం దినోత్సవం సందర్భంగా భారత మాత విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. 1994–95 పూర్వ విద్యార్థులు సుమారు రూ.లక్ష ఖర్చు చేసి విగ్రహం ఏర్పాటు చేశారు.



భరతమాత వేషధారణలో చిన్నారి

పరవాడ మండలంలో..

పరవాడ: ఎంపీపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మిశ్రీనివాసరావు జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, నాయకులు చుక్క రామునాయుడు, ఎంపీడీవో వి.హేమసుందర్రావు, ఈవోఆర్డీ పద్మజ, జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు పాల్గొన్నారు.

- తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో తహసీల్దారు పి.కనకారావు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.
- తానాం ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఆరుగురికి కెనరాబ్యాంకు మేనేజర్ రమేష్ రూ.22500 ఉపకార వేతనాలుఅందజేశారు.
- సింహాద్రి ఎన్టీపీసీ సాధన క్రీడా మైదానంలో సంస్థ జీజీఎం సంజయ్‌కుమార్ సిన్హా జాతీయ జెండా ఎగుర వేసి సీఐఎస్ఎఫ్ దళాల గౌరవ వందనం స్వీకరించారు. సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ఉద్యోగులను అవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు బి.రామారావు, ఎస్. గోవిందరాజన్, డి.పి పాత్ర, రుమా డీ శర్మ, డీఏసీ అధ్యక్షురాలు అంజూసిన్హా పాల్గొన్నారు.
- పరవాడ పోలీస్ స్టేషన్ సీఐ పెదిరెడ్ల ఈశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు సురేష్, తేజేశ్వరరావు, మల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.వి. నారాయణరావు జెండాకు వందనం చేశారు.ఐపీఈ–2023లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.
- ముత్యాలమ్మపాలెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ చింతకాయల సుజాతముత్యాలు జెండా ఎగుర వేశారు. జెడ్పీ పాఠశాలలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బొంది అచ్చిబాబు పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వి.దిలీప్‌కు రూ.2500, జి.భానుకు రూ.1500, సీహెచ్. మనోజ్‌కుమార్‌కు రూ.1000 చొప్పున నగదు అందజేశారు.
- ఫార్మాసిటీలోని ఎస్ఎస్ఎఫ్ ఇండియా పరిశ్రమలో సీఎండీ కుమరేశన్ రాజేంద్రన్ జాతీయ జెండా ఎగురవేశారు.



విద్యార్థినికి నగదు అందజేస్తున్న సింహాచలం దేవస్థానం ఈఈ శ్రీనివాసరాజు



అంధుల పాఠశాల విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ అన్నంరెడ్డి శిరీష



సమరయోధుల వేషధారణలోని మౌంట్‌డియోస్ చిన్నారులతో సీఐ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి



వందనం సమర్పిస్తున్నపెందుర్తి పీఏసీఎస్ చైర్మన్ నరసింహమూర్తి, తదితరులు



పోలీస్ స్టేషన్ వద్ద జెండా ఎగుర వేసిన సీఐ ఈశ్వరరావు



ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎన్టీపీసీ జీజీఎం సిన్హా



వేడుకల్లో ఎస్ఎస్ఎఫ్ సీఎండీ కుమారేషన్ రాజేంద్రన్



పునరావాసుల లేఅవుట్‌లోని పాఠశాల వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న కర్రి అప్పలస్వామి



చీమలాపల్లి ఎంపీపీ స్కూల్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు



తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు మిఠాయిలు పంచుతున్న జెడ్పీటీసీ పి.ఎస్.రాజు



సబ్బవరం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ బోకం సూర్యకుమారి, చిత్రంలో జెడ్పీ వైస్ చైర్మన్ తుంపాల తదితరులు



అనకాపల్లిలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో సబ్బవరం కేజీబీవీ విద్యార్థులు మొదటి స్థానం సాధించారు. ఇన్‌చార్జి మంత్రి రాజన్నదొర చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.
- అనకాపల్లి టౌన్

సృజనాత్మక ఆలోచనలకు సహకారం

ఏయూ క్యాంపస్: సృజనాత్మక ఆలోచనలకు సంపూర్ణ సహకారం అందిస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహిస్తున్న 'ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ సామర్థ్యాల పెంపు'ఒక రోజు వర్క్‌షాప్ పోస్టర్‌ను వీసీ ఆవిష్కరించారు. ఈ నెల 31న నిర్వహించే ఈ కార్యక్రమంలో ఏయూ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల విద్యార్థులు భాగస్వాములు అవుతారు. అత్యుత్తమమైన 5 ఆలోచనలను ఎంపిక చేసి ఏయూ ఎ హబ్‌లో స్థానం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.మల్లికార్జునరావు, ఆచార్య కె.రమాసుధ, విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు గౌతు లచ్చన్న జయంతి

సర్దార్ గౌతు లచ్చన్న జయంతి పోస్టర్‌ను ఏయూ వీసీ ప్రసాదరెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. గ్రీన్ పార్క్ హోటల్ చేరువలో ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద బుధవారం ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం కన్వీనర్ పితాని ప్రసాద్, పరిశోధకులు తాతారావు, జి.అశోక్, కె.సత్యం పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఇకపై పంచాయతీల్లో డిజిటల్ చెల్లింపులు

సబ్బవరం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇకపై ప్రభుత్వానికి చెల్లించే ఫీజులు, చెల్లింపులను నగదు రహిత యూపీఐ,డిజిటల్ ఆధారిత చెల్లింపులు చేయవచ్చని ఈవోఆర్డీ మహేష్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం పంచాయతీల్లో ఇంటి పన్నులు, భవన నిర్మాణ ఫీజులు,లైసెన్స్ ఫీజు వంటి అనేక చెల్లింపులు నగదు రూపంలో మాత్రమే జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు దాడి ఝాన్సీలక్ష్మీరాణి, చొక్కాకుల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ఆరిలోవ: ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. జీవీఎంసీ తొమ్మిదో వార్డు హనుమంతవాక దరి క్రాంతినగర్‌లో లింగాల శ్రీనివాస్(25) కలహాలు కారణంగా కొద్ది రోజులుగా కుటుంబానికి దూరంగా ఉంటున్నాడు. భార్య కూడా అందుబాటులో లేదు. దీంతో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న ఆయన మంగళవారం ఫ్యాన్‌కు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శ్రీను మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు.

ఉత్తమ సేవలకు పురస్కారం



మంత్రి విడదల రజని చేతులమీదగా సర్టిఫికెట్ అందుకుంటున్న అప్పన్న దేవస్థానం ఉద్యోగులు చక్రవర్తి, వరహాలరావు, రాజా

సింహాచలం: 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో ఉత్తమ సేవలందించిన ముగ్గురు ఉద్యోగులు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. నగరంలో మంగళవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని చేతుల మీదుగా అప్పన్న దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు చక్రవర్తి, వరహాలరావు, రాజా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.